## మళ్లీ గెలిపించండి..

**నేను సిరిమంతుడిని కాదు.. పనిమంతుడిని**

# రెండింతలు అభివృద్ధి చేస్తా..

- కాంగ్రెస్ గెలిస్తే కమీషన్ల పాలనే..
- మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ
- పాకాల కృతజ్ఞతా ఓటు వేయాలి
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- గ్రామగ్రామాన పెద్దికి బ్రహ్మరథం
- బతుకమ్మలు, కోలాటాలతో ఘన స్వాగతం



ఖానాపురం: ధర్మారావుపేటలో కార్యకర్తలతో కలిసి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఖానాపురం, నవంబర్ 6: 'ఒక్కసారి గెలిపిస్తేనే కోట్లాది రూపాయలతో నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశా. రెండోసారి గెలిపిస్తే మొదటి దానికి రెండింతలు అభివృద్ధి చేసి చూపిస్తా' అని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తూరు, రంగాపురం, రాగంపేట, ధర్మారావుపేట, బాలుతండా, మర్మాగిబోడుతండా, భద్రుతండా, కొడ్తిమాట్‌తండా, గొల్లగూడెంతండా, బోటిమీదితండా, నాజీతండా, వేపచెట్టుతండా, మంగళవారిపేట, బుధరావుపేటలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొదట కొత్తూరు దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పెద్ది తన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామగ్రామాన మహిళలు బతుకమ్మలు, బోనాలు, కోలాటాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులతో కలిసి పెద్ది బైక్ ర్యాలీ నిర్వహించారు. డప్పుచప్పుళ్లు, జై బీఆర్ఎస్ నినాదాలతో ఎన్నికల ప్రచారం హోరెత్తింది. గ్రామాలన్నీ గులాబీమయంగా మారాయి. పెద్ది ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరిస్తూ జోష్‌గా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పెద్ది పలు గ్రామాల కూడళ్లతో మాట్లాడారు.

### ఒక్కరూ పాకాలను పట్టించుకోలేదు

గతంలో ప్రతి ఎన్నికల్లో పోటీ చేసిన నాయకులందరూ పాకాల నినాదంతో ఓట్లేయించుకొని గెలిచిన వారేనని ఎమ్మెల్యే పెద్ది అన్నారు. కానీ, ఏ ఒక్కరూ పాకాలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. గత ఎన్నికల్లో తాను పాకాలకు గోదావరి జలాలను తెస్తేనే మళ్లీ ఓట్లు అడుగుతానని హామీ ఇచ్చానన్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా వెనుదిరుగకుండా మాట నిలుపుకున్నట్లు చెప్పారు. పాకాలకు గోదావరి జలాలు తీసుకొచ్చి ఈ ప్రాంత ప్రజల పాదాలు కడిగానన్నారు. అందుకు కృతజ్ఞతగా కారు గుర్తుకు ఓట్లు వేసి తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వస్తే అసైన్డ్ భూములను క్రమద్ధీకరిస్తానని, మంగళవారిపేట భూములకు గోదావరి జలాలను మళ్లిస్తానని, అదేవిధంగా రూ. 140 కోట్లతో పాకాల పంట కాల్వలను ఆధునీకరిస్తానని హామీ ఇచ్చారు.

### పంట కాల్వలను పూడ్చిన కాంగ్రెస్

కాంగ్రెస్ నాయకులు గతంలో పాకాల పంట కాల్వల ఆధునీకరణను రూ. 40 కోట్లతో చేపట్టి కమీషన్లకు కక్కుర్తి పడి ఉన్న కాల్వలను పూడ్చివేశారని పెద్ది విమర్శించారు. దాని ఫలితమే నేడు చివరి ఆయకట్టు భూములకు నీళ్లు అందడం లేదన్నారు. తాను ఒక ప్రణాళికాబద్ధంగా రాత్రింబవళ్లు పనిచేస్తేనే నర్సంపేట నియోజకవర్గాన్ని ఐదేళ్లలోనే ఇంత అభివృద్ధి చేయగలిగినట్లు స్పష్టం చేశారు. అదేవిధంగా తాను ఎమ్మెల్యే కాకముందు శాసన సభ్యుడు అయిన తర్వాత జరిగిన అభివృద్ధిపై చర్చ జరగాలన్నారు. తాను సిరిమంతుడిని కాదని.. పనిమంతుడినని పెద్ది అన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడడతంతో కాంగ్రెస్ నాయకులు ఊళ్లలో కొత్త బిచ్చగాళ్లలా తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. కరోనా లాంటి కష్టకాలంలో ప్రజలకు అందుబాటులో లేకపోవడమే కాకుండా నాలుగేళ్లు కనిపించకుండాపోయిన హస్తం నేతలను ప్రజలు నిలదీయాలని కోరారు. కాంగ్రెస్ గెలిస్తే మన రాష్ట్రం మళ్లీ 20 ఏళ్లు వెనక్కి పోతుందన్నారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, ఎంపీపీ ప్రకాశ్‌రావు, జడ్పీటీసీ బత్తిని స్వప్న, శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జీ రాణాప్రతాప్‌రెడ్డి, కుంచారపు వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు బూస రమా అశోక్, కందిక నరేశ్, బాషబోయిన ఐలయ్య, వెన్ను శ్రుతి, పూర్ణచందర్‌రావు, సుమన్, బాలకిషన్, పద్మావతి, పద్మ, కాస ప్రవీణ్‌కుమార్, రమేశ్‌నాయక్, శైలజ, సునీత, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేస్తా

నర్సంపేటరూరల్: తనను మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే నర్సంపేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురిజాలకు చెందిన పది మంది యువకులు పెద్ది సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. దౌడు రఘువరన్, చిన్నపెల్లి వంశీ, చిన్నపెల్లి రాజు, గొడిశాల ఆకాశ్, పంజ చందర్, చిన్నపెల్లి బాను, దౌడు రాజేశ్, తప్పెట్ల శివకుమార్‌తోపాటు మరికొంత మందికి పెద్ది గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పెద్ది మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కొడారి రవన్న, క్లస్టర్ ఇన్‌చార్జీలు మచ్చిక నర్సయ్యగౌడ్, మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, తాళ్లపెల్లి రాంప్రసాద్, సర్పంచ్ గొడిశాల రాంబాబు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం, మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, మండల యూత్ ఉపాధ్యక్షుడు మర్థ సతీశ్ పాల్గొన్నారు. అదేవిధంగా చంద్రయ్యపల్లికి చెందిన ఇప్ప నాగులు, ఎలకంటి శ్రీనుతోపాటు మరో ఐదుగురు బీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ బరిగెల లావణ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు జర్పుల వీరన్న, నాయకులు బయ్య నవీన్, కోడెపాక రాజు, బరిగెల దశరథం, కుక్కమూడి శంకర్, రాచర్ల నాగరాజు, ఉప్పుల రాజు, పెద్ది తిరుపతిరెడ్డి, రాజన్న, శివకుమార్ పాల్గొన్నారు.

### పెద్ది సమక్షంలో భారీగా చేరికలు

రాజేశ్వర్‌రావుపల్లిలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో యువకులు బీఆర్ఎస్‌లో భారీగా చేరారు. గ్రామంలో 40 మంది యువకులు, కాంగ్రెస్, బీజేపీకి చెందిన పలువురు కార్యకర్తలను పెద్ది ఆహ్వానించారు. బీజేపీ నుంచి గ్రామ అధ్యక్షుడు మోటం హరీశ్, పోలు ఓదెలు, వీరమల్ల రాజశేఖర్, తాటికొండ చిరంజీవి, వీరమల్ల శ్రీకాంత్, తాటికొండ సుధాకర్, తాటికొండ వినయ్, తాటికొండ అజయ్, తాటికొండ పవన్, తాటికొండ బన్నీ, తాటికొండ గణేశ్, తాటికొండ సురేశ్, తాటికొండ రంజిత్, మండల కుమార్, భాషబోయిన అభిలాశ్, తాటికొండ రామ్‌చరణ్, రానబోయిన సురేశ్, తాటికొండ కుమారస్వామి, పోలు రాజు, మోటం సాంబయ్య, కేశసి సాంబయ్య, మండల మల్లయ్య, తాటికొండ నరేశ్, బొజ్జ రమేశ్, ఎద్దు సాంబయ్య, జన్ను రాజేంద్రప్రసాద్, జన్ను రమేశ్, వీరమల్ల కిరణ్, వీరమల్ల కృష్ణ, పోలు కిరణ్‌తోపాటు మరి కొంతమంది బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కన్వీనర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ బొజ్జ యువరాజ్, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, పెద్ది తిరుపతిరెడ్డి, జర్పుల వీరన్న పాల్గొన్నారు.

## నాలుగో రోజు 7 నామినేషన్లు

**వరంగల్, హనుమకొండ జిల్లాల్లో దాఖలు**

**పశ్చిమలో 2, తూర్పు 1, పరకాల 2, నర్సంపేటలో 2 నమోదు**

హనుమకొండ/ వరంగల్/పరకాల/నర్సంపేట, నవంబర్ 6: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్, హనుమకొండ జిల్లాలోని నియోజకవర్గాల్లో సోమవారం ఏడు నామినేషన్లు దాఖలయ్యాయి. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో గడ్డం నాగార్జున ఎంసీపీఐ(యూ), కోగిల రూప ధర్మ సమాజ్ పార్టీ తరపున నామినేషన్లు వేసినట్లు రిటర్నింగ్ అధికారి ఎల్.రమేశ్ తెలిపారు. తూర్పు నియోజవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా జన్ను ప్రమీల నామినేషన్ దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. పరకాల ఆర్టీవో కార్యాలయంలో గీసుగొండ మండలం ధర్మారం గ్రామానికి చెందిన పున్నం భాగ్యశ్రీ, నడికూడ మండలం కౌకొండకు చెందిన పూరెళ్ల రమేశ్ స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ వేసినట్లు ఆర్‌వో శ్రీనివాస్ తెలిపారు. నర్సంపేటలో న్యూడెమోక్రసీ పార్టీ తరపున పాపయ్యపేటకు చెందిన మొగిలి ప్రతాప్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా తొపనగడ్డతండాకు చెందిన బానోత్ ప్రేమ్‌లాల్ నామినేషన్ వేసినట్లు రిటర్నింగ్ అధికారి కృష్ణవేణి తెలిపారు.

**UNION BANK OF INDIA**
**NARASAMPET BRANCH**

**DRAFT DEMAND NOTICE UNDER SEC. 13 (2)**
(In Case the Secured Asset is in the Name of Borrower/Guarantor)

Ref: 03951/51/SARFAESIA Date: 25-08-2023
Place : Narasampet

**Applicant(Borrower):** Mrs. Bhukya Parvathi, W/o. B. Ramesh, H.No. 4-68, Thurpu Thanda, Elugur Station, Elugur (Rangampet), Sangem Mandal, Waranagal Dt, Pin: 506330. Co-obiligant : Mr. B. Ramesh, H.No: 4-68, Thurpu Thanda, Elugur Station, Elugur (Rangampet), Sangem Mangal, Warangal Dt, Pin: 506330. Guaranor: Mr. Amgoth Hanuma, S/o. Lakya, 4-66/15, Pakhal Road, Narasampet, Pin: 506132.

Sir/Madam,

Sub: **Enforecement of Security Interest Action Notice - In connection with the credit facilities enjoyed By you with us - Classified as NPA**

We have to inform you that your account / accounts **1) 039530100113286, 2) 039513100079937, 3) 039530100119794, 4) 039530100137815** has been / have been classified as NPA account **AS ON 17-02-2023** pursuant to your default in making repayment of dues/instalment / interest. As on date a sum of Rs. 28,10,794/- (Twenty Eight Lakhs Ten Thousand Seven Hundred Ninty Four Rupes) in outstanding in your account/accounts as shown below.

| | Name of Facility | Account No. | Amount Due |
|---|---|---|---|
| 1. | HOUSING LOAN | 039530100113286 | Rs. 11,50,394-00 |
| 2. | OCC LOAN | 039513100079937 | Rs. 4,93,000-00 |
| 3. | TLOEI LOAN | 039530100119794 | Rs. 9,07,200-00 |
| 4. | UGECL LOAN | 039530100137815 | Rs. 2,60,200-00 |

**Total Amount : Rs. 28,10,794.00** (**Rupees Twenty Eight Lakhs Ten Thousand Seven Hundred Ninty Four Rupees only)** (Should be inclusive of Dummy Ledger)

In spite of our repeated demands you have not paid any amount towards the amount outstanding in your account / accounts / you have not discharged your liabilities.

We do hereby call upon you in terms of section 13(2) of the Securitisation and Reconstruction of Financial Assets and enforcement of Security Interest Act, 2002, to pay a sum of **Rs. 28,10,794/-** together with interest at the rate of 10.35% p.a. with monthlyrest/as per the terms and conditions of loan documents executed by you and discharge your liabilities in full within 60 days from the date of receipt of this notice, failing which, we shall be constrained to enforce the following securities created by you in favour of the bank by exercising any or all of the rights given under the said Act.

**DESCRIPTION OF THE SECURED ASSETS:**

**Description of Properties:** Open Plot with H.No. 1-430 at Ward No. 2, Narasampet Village and Mandal, Warangal Dt with an extent of 121.00 Sq.Yards. **Boundaries :** East: Plot of Alakunta Murali, West: Plot of Muddangula Ilaiah, North: Compound wall of Govt. Degree College, South: G.P. Road.

**1)** Please note that if you fail to remit the dues within 60 days and if Bank exercises all its rights under this Act and if the dues are not fully satisfied with the sale of proceeds of the secured assets, we shall be constrained to take appropriate legal action against you in a court of law/Debt Recovery Tribunal for recovery of the balance amount from you.

**2)** As per sec. 13 (13) of the Act, on receipt of this notice you are restrained from disposing of or dealing with the above securities except in the usual course of business without the consent of the Bank. Please note any violation of this section entails serious consequences.

**3)** Your kind attention is invited to provisions of sub-section (8) of Section 13 of the SARFAESI in respect of time available, to redeem the secured assets.

**POSSESSION NOTICE** Annexure-I
**[Rule 8(1)]** (For immovable property)

Whereas,

The undersigned being the authorised officer of Union Bank of India, Open Plot with H.No. 1-430 at Ward No. 2, Narasampet Village and Mandal, Warangal Dt., under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement Security Interest (Second) Act, 2002 (Act No. 54 of 2002) and in exercise of powers conferred under Section 13(12) read with rule 3 of the Security Interest (Enforcement) Rules, 2002 issued a demand notice dated 25-08-2023 calling upon the borrower Shri Bhukya Parvathi W/o Ramesh to repay the amount mentioned in the notice being Rs. 28,10,794/- (Rupees Twenty Eight Lakhs Ten Thousand Seven Hundred Ninty Four Only) within 60 days from the date of receipt of the said Notice.

The borrower having failed to repay the amount, notice is hereby given to the borrower and the public in general that the undersigned has taken possession of the property described herein below in exercise of powers conferred on him/her under Section 13(4) of the said Act read withrule 8 of the said rules on this 1st day November Month of the year 2023.

The borrower in particular and the public in general is hereby cautioned not to deal with the property and any dealings with the property will be subject to the charge of the Open Plot with H.No: 1-430 at Ward no:2, Narasampet Village and Mandal, Warangal Dt., for an amount of Rs. 28,10,794/- (Rupees Twenty Eight lakhs Ten Thousand Seven Hundred Ninty Four Only) and interest thereon.

The borrower's attention is invited to provisions of sub-section (8) of section 13 of the Act, in respect of time available to the borrower to redeem the secured assets.

**DESCRIPTION OF IMMOVABLE PROPERTY**

Item No. 1 : All that part of the property consisting of Open plot with H.No. 1-430 admeasuring an extent of 121.00 Sq.Yds (or 101.20 Sq.Mts., located at Ward No. 2, Narasampet Village and Mandal, Warangal Dt., Telangana in the name of Sri Bhukya Parvathi, W/o. Ramesh. Bounded : On the East: Plot of Alakunta Murali, On the West: Plot of Muddangula Ilaiah, On the by North: Compound wall of Govt. Degree College, On the by South: G.P. Road.

Date : 01-11-2023 **Sd/- Authorised Officer,**
Place : Narasampet **Union Bank of India**

# భాష ప్రాధాన్యం తగ్గడమంటే విలువ తగ్గడమే..

**కేయూ వీసీ ప్రొఫెసర్ రమేశ్**



మాట్లాడుతున్న రమేశ్

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 6: భాష ప్రాధాన్యం తగ్గడమంటే.. ఆ సమాజం విలువ తగ్గడమేనని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో తెలుగు శాఖ సమన్వయంతో భారతీయ భాషా సంస్థ, మైసూర్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన తెలుగులో పరీక్ష మూల్యాంకనం ప్రశ్నాంశ రచనపై జరుగుతున్న ఆరు రోజుల శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సభకు అధ్యక్షత వహించిన ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్, తెలుగు విభాగం శాఖాధ్యక్షుడు ప్రొఫెసర్ బన్నా అయిలయ్య మాట్లాడుతూ తెలుగు ఒక భాష.. గొప్ప భాష అంటూ ఉండదని, అన్ని భాషలూ సమానమేనన్నారు. అయితే, మాతృభాష మనిషికి, సమాజానికి మధ్య ఒక చక్కని వారధి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పన్నెండు కోట్ల మంది మాట్లాడే తెలుగు అతి త్వరలో అంతరించిపోయే 50 భాషల్లో ఒకటనే విషయం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. గౌరవ అతిథి కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ మాట్లాడుతూ తెలుగులో పరీక్ష మూల్యాంకనం ప్రశ్నాంశ రచనపై ఒక శాస్త్రీయమైన అధ్యయనం జరగడం మంచి విషయమన్నారు. అయితే, మాతృభాషను మార్కెట్ పోటీ విపరీతంగా ప్రభావితం చేస్తున్నదని, దీనికి మనమంతా బాధ్యులమేనన్నారు. భారతీయ భాషా సంస్థ మాజీ డైరెక్టర్ ఆచార్య డీజీరావ్ మాట్లాడుతూ భారతీయ భాషలను రక్షించడం ఎలా అనే అంశంపై భారతీయ భాషా సంస్థ ఒక ఆలోచన చేస్తున్నదని అయితే మాతృభాషలో ప్రావీణ్యం సాధిస్తే మిగతా అన్ని భాషల్లో పట్టు సాధించడం సులభతరం అవుతుందన్నారు. కార్యక్రమంలో భారతీయ భాషా సంస్థ బాధ్యులు డాక్టర్ పంకజ్ ద్వివేది కార్యక్రమ లక్ష్యాలపై ప్రసంగించారు. కార్యక్రమానికి డాక్టర్ ఎం.నారాయణరెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు.

### గెస్ట్ లెక్చరర్ల నియామకానికి దరఖాస్తులు

పరకాల/హనుమకొండచౌరస్తా, నవంబర్ 6: పరకాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్ గెస్ట్ లెక్చరర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సంతోష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24వ విద్యా సంవత్సరానికి అభ్యర్థులు ఇంగ్లిష్ సబ్జెక్టులో 55 శాతం (ఎస్సీ, ఎస్టీలు 50 శాతం) మార్కులతో పీజీ ఉత్తీర్ణులై ఉండాలన్నారు. సెట్, నెట్, పీహెచ్‌డీ అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందని, అభ్యర్థులు ఈ నెల 9లోగా విద్యార్హత సర్టిఫికెట్లను కళాశాలలో అందించాలని కోరారు. వివరాలకు 995 1535357 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. అలాగే, హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులకు ఈ నెల 8న ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి తెలిపారు. కంప్యూటర్ సైన్స్/అప్లికేషన్-రెండు పోస్టులు ఉన్నాయని అభ్యర్థులు ఈ నెల 7న సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.